# గణితం - బోధన పద్ధతులు

1. అభ్యసనానికి మూలం

ఎ) సంసిద్ధత    బి) ప్రేరణ    సి) అనుభవం    డి) వేగం

2. ఆగమన పద్ధతికి మరో పేరు

ఎ) సూత్రీకరణ పద్ధతి    బి) అనుమానోపపత్తి పద్ధతి

సి) ప్రతిస్థాపన పద్ధతి    డి) పై మూడు

3. ముందుగా కనుగొన్న సత్యాన్ని మొదట విద్యార్థులకు చెప్పే పద్ధతి

ఎ) ఆగమన పద్ధతి    బి) నిగమన పద్ధతి    సి) విశ్లేషణ పద్ధతి    డి) అన్వేషణ పద్ధతి

4. తగినన్ని మూర్త ఉదాహరణలతో సూత్రాన్ని రాబట్టడం ఏ పద్ధతి అవుతుంది.

ఎ) సాధారణ పద్ధతి    బి) అన్వేషణ పద్ధతి    సి) ఆగమన పద్ధతి    డి) నిగమన పద్ధతి

5. కింది వాటిలో ఏ పద్ధతి ''ప్రత్యేకాంశం నుంచి సాధారణీకరణానికి'' సూత్రం పై ఆధారపడింది

ఎ) ఆగమన పద్ధతి    బి) నిగమన పద్ధతి    సి) ప్రకల్పన పద్ధతి    డి) సంశ్లేషణ పద్ధతి

6. కింది వాటిలో గణితం నేర్చుకోవడానికి సహజమైన పద్ధతి

ఎ) ప్రయోగ పద్ధతి    బి) క్రీడా పద్ధతి    సి) ఆగమన పద్ధతి    డి) విశ్లేషణ పద్ధతి

7. ఆగమన పద్ధతిలో బోధించడం వల్ల విద్యార్థులో పెంపొందే నైపుణ్యాలు

ఎ) అన్వేషణ దృక్పదం    బి) వాస్తవిక పరిశీలన    సి) తార్కిక ఆలోచన    డి) పై మూడు

8. ఆగమన విధానంలో పరిమితి కానిది

ఎ) అధిక శ్రమ    బి) ప్రాథమిక స్థాయి వారికి ఉపయోగపడదు

సి) అధిక సమయం    డి) విసుగు

9. ''అమూర్తం నుంచి మూర్తానికి'' ఈ నియమం పై ఆధారపడిన బోధనా పద్ధతి

ఎ) ప్రతిస్థాపన పద్ధతి    బి) సూత్రీకరణ పద్ధతి

సి) సూత్ర ప్రయోగ పద్ధతి    డి) అనుమానోపపత్తి పద్ధతి

10. $a^2 - b^2 = (a + b)(a - b)$ సూత్రం ఉపయోగించి $4x^2-81$ ని కారణాంకాలుగా విభజించుటను బోధించే పద్ధతి

ఎ) సూత్రీకరణ పద్ధతి    బి) నిగమన పద్ధతి

సి) ప్రతిస్థాపన పద్ధతి    డి) ఆగమన పద్ధతి

11. $V = lbh$ అయిన $l = {}^{v}/_{bh}$ అని బోధించేందుకు అనువైన బోధనా పద్ధతి

ఎ) ఆగమన పద్ధతి    బి) నిగమన పద్ధతి    సి) అన్వేషణ పద్ధతి    డి) ప్రకల్పన పద్ధతి

12. వేగ, కచ్చితత్వాలను పెంపొందించే బోధనా పద్ధతి

ఎ) ఆగమన పద్ధతి బి) విశ్లేషణ పద్ధతి సి) ప్రకల్పన పద్ధతి డి) నిగమన పద్ధతి

13. ఏ పద్ధతిలో సారాంశానికి దత్తాంశానికి సంబంధం కనుగొనవచ్చు

ఎ) ఆగమన పద్ధతి బి) విశ్లేషణ పద్ధతి సి) నిగమన పద్ధతి డి) సంశ్లేషణ పద్ధతి

14. గణిత గ్రంథ రచనలకు అనువైన బోధనా పద్ధతి

ఎ) సంశ్లేషణ పద్ధతి బి) ఆగమన పద్ధతి సి) విశ్లేషణ పద్ధతి డి) ప్రయోగ పద్ధతి

15. విశ్లేషణ పద్ధతిలో ఎటునుంచి ఎటు వెళ్ళాలి

ఎ) తెలిసిన అంశం నుంచి తెలియని అంశానికి

బి) తెలియని అంశం నుంచి తెలిసిన అంశానికి

సి) తెలిసిన అంశం నుంచి తెలిసిన అంశానికి

డి) తెలియని అంశం నుంచి తెలియని అంశానికి

16. ''ఆశించిన పర్యావసానం వచ్చేవరకు ఆవశ్యక సోపానాలను అనుసరించడం'' ఏ పద్ధతి ప్రక్రియ

ఎ) విశ్లేషణ పద్ధతి బి) సంశ్లేషణ పద్ధతి సి) అన్వేషణ పద్ధతి డి) ప్రకల్పన పద్ధతి

17. గణితంలో నేర్చుకున్న సూత్రాలను, నియమాలను కలిపి వాటి ఆధారంగా సమస్యను సాధించడం ఏ పద్ధతి

ఎ) ఆగమన పద్ధతి బి) సంశ్లేషణ పద్ధతి సి) క్రీడా పద్ధతి డి) ప్రకల్పన పద్ధతి

18. సంశ్లేషణ విధానం ఎటు నుంచి ఎటు వైపు సాగుతుంది.

ఎ) దత్తాంశం నుంచి దత్తాంశానికి బి) దత్తాంశం నుంచి సారాంశానికి

సి) సారాంశం నుంచి సారాంశానికి డి) ఏదికాదు

19. కింది వాటిలో స్మృతికి అధిక ప్రాధాన్యం ఇచ్చే పద్ధతి

ఎ) నిగమన బి) ఆగమన సి) విశ్లేషణ డి) ఏదికాదు

20. 'హ్యూరిస్టిక్' అనే పదం ఏ పదం నుంచి ఉద్భవించింది

ఎ) హైర్ బి) హేరిస్ సి) హరియిస్ డి) హురిస్కో

21. అన్వేషణ పద్ధతికి మూల పురుషుడు

ఎ) కిల్ పాట్రిక్ బి) స్టీవెన్సన్ సి) ప్రొబెల్ డి) ఆర్మ్‌స్ట్రాంగ్

22. అన్వేషణ విధానంలో దేనికి అధిక ప్రాధాన్యత ఉంటుంది.

ఎ) జ్ఞాన సంపాదనకు బి) ప్రక్రియకు సి) ఫలితానికి డి) ఆటలకు

23. ఆవిష్కరణ పద్ధతిలో ముఖ్య నియమం

ఎ) క్రియల ద్వారా అభ్యసనం బి) తార్కిక ఆలోచన

సి) తెలిసిన అంశాల నుంచి తెలియని అంశాలకు డి) పై మూడు

24. కింది వాటిలో అన్వేషణ పద్ధతికి చెందనిది

ఎ) పరిస్థితి కల్పించుట బి) నిర్దేశిత ప్రత్యక్ష్య అనుభవం

సి) స్వయం ఆలోచన, స్వయం అధ్యయనం డి) మానసిక అభివృద్ధి

**25. అన్వేషణ పద్ధతిలోని లోపం**

ఎ) జ్ఞానేంద్రీయ శిక్షణ బి) ఉపాధ్యాయునికి అధిక శ్రమ

సి) అన్వేషణా పద్ధతి డి) స్వయం ఆలోచన

**26. ప్రత్యక్ష ఆచరణ ద్వారా కొత్త విషయాల అభ్యసన ఏ విధానానికి చెందినది**

ఎ) విశ్లేషణ పద్ధతి బి) నిగమన పద్ధతి సి) ప్రకల్పన పద్ధతి డి) ఏదికాదు

**27. ప్రాజెక్ట్ పద్ధతితో సంబంధం లేని వ్యక్తి**

ఎ) కిల్ పాట్రిక్ బి) స్టీవెన్సన్ సి) బెలార్డ్ డి) యంగ్

**28. 'విద్యావిహారాలు' ఏ ప్రకల్పనగా చెప్పవచ్చు**

ఎ) నిర్మాణాత్మక బి) ప్రజ్ఞ సి) ఆనందదాయక డి) జీవితోపయోగ

**29. ఇచ్చిన సమస్యను విద్యార్థి పరిష్కరించడం ఎటువంటి ప్రకల్పన**

ఎ)ప్రజ్ఞ బి) నిర్మాణాత్మక సి) ఆనందదాయక డి) జీవితోపయోగ

**30. విద్యార్థి తనగ్రామానికి సంబంధించిన వివిధ విషయాలను సేకరించి రేఖాచిత్రాల ద్వారా ప్రదర్శించే ప్రకల్పన**

ఎ) జీవితోపయోగ బి) వ్యక్తిగత సి) సామూహిక డి) నిర్మాణాత్మక

**31. సంసిద్ధత, అభ్యసన, ఫలిత సూత్రాలపై ఆధారపడిన పద్ధతి**

ఎ) ఆగమన పద్ధతి బి) అన్వేషణా పద్ధతి

సి) ప్రకల్పన పద్ధతి డి) సమస్య పరిష్కార పద్ధతి

**32. సమస్యా పరిష్కారానికి అవసరమైన అంశం**

ఎ) భావనల అవగాహన బి) అంతర్ దృష్టి, ఉపజ్ఞత

సి) ఆలోచనా స్వాతంత్ర్యం డి) పై మూడు

**33. కష్టమైన రాతసమస్యను పోలిన సులభమైన గణిత సమస్యను ఇచ్చే పద్ధతి**

ఎ) పునఃప్రవచన పద్ధతి బి) సాదృశ్యాల పద్ధతి

సి) ఆధారతల పద్ధతి డి) చిత్రీకరణ పద్ధతి

**34. ప్రాజెక్ట్ పద్ధతిని అమలు చేయడంలో మూడవ దశ**

ఎ) ప్రాజెక్టు అమలు బి) పథక నిర్మాణం

సి) ప్రాజెక్ట్ మూల్యాంకనం డి) ఏదికాదు

**35. శ్రమ పై గౌరవం పెంపొందించే పద్ధతి**

ఎ) ఆగమన పద్ధతి బి) అన్వేషణా పద్ధతి సి) ప్రకల్పన పద్ధతి డి)విశ్లేషణ పద్ధతి

**36. విద్యార్థిని పరిశోధకుడి స్థానంలో ఉంచే బోధనా పద్ధతి**

ఎ) అన్వేషణా పద్ధతి బి) ప్రకల్పన పద్ధతి సి) సమస్యా పద్ధతి డి) నిగమన పద్ధతి

**37.** C = 2πr **సూత్రాన్ని రాబట్టేందుకు అనువైన బోధనా పద్ధతి**

ఎ) విశ్లేషణ బి) ఆగమన సి) నిగమన డి) ప్రకల్పన

**38. విద్యార్థి సంపూర్ణ అవగాహనకు తోడ్పడే బోధనా పద్ధతి**

ఎ) విశ్లేషణ బి) నిగమన సి) సంశ్లేషణ డి) ఏదికాదు

**39. నిజ జీవిత సంఘటనలకు అధిక ప్రాధాన్యత నిచ్చే పద్ధతి**

ఎ) ఆగమన బి) అన్వేషణ సి) ప్రకల్పన డి) నిగమన

**40. 'పరిస్థితిని కల్పించడం' ఇది ఏ బోధనా పద్ధతి సోపానం**

ఎ) విశ్లేషణ బి) ఆగమన సి) ప్రకల్పన డి) ఏదికాదు

**జవాబులు**

1) ఎ 2) డి 3) బి 4) సి 5) ఎ 6) సి 7) డి 8) బి 9) సి 10) బి 11) బి 12) డి 13) బి 14) ఎ 15) బి16) డి 17) బి 18) బి 19) ఎ 20) డి 21) డి 22) బి 23) డి 24) ఎ25) బి26)సి 27) డి28) సి 29)ఎ 30) డి 31) సి 32) డి 33) బి 34) ఎ 35) సి 36) ఎ 37) బి 38) ఎ 39) సి 40) సి

SAKSHI